https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ.ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 44. అద్ దుఖాన్ 44. సూరతుద్ దుఖాన్ 44 سُورَةُ الدُّخَانِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 – 2 హా మీమ్. స్పష్టమైన ఈ గ్రంథం తోడు! | హా.మీమ్ (1)<br>వల్ కితాబిల్ ముబీన్ (2) | حٰمٓ ① وَالْكِتٰبِ الْمُبِيْنِ ② |
| 3 నిశ్చయంగా మేము దీనిని శుభ ప్రదమైన రాత్రియందు[1] అవతరింపజేశాము. నిస్సందేహంగా మేము హెచ్చరిక చేసేవాళ్ళము. | ఇన్నా అన్‌జల్నాహు ఫీ లైలతిమ్ ముబారకతిన్ ఇన్నా కున్నా మున్‌జిరీన్ (3) | اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةٍ مُّبٰرَكَةٍ اِنَّا كُنَّا مُنْذِرِيْنَ ③ |
| 4 ఆ రాత్రియందే కీలకమైన ప్రతి ఉత్తర్వూ జారీ చేయబడుతుంది. | ఫీహా యుఫ్‌రకు కుల్లు అమ్రిన్ హకీమ్ (4) | فِيْهَا يُفْرَقُ كُلُّ اَمْرٍ حَكِيْمٍ ④ |
| 5 మా వద్ద నుండి ఆజ్ఞ రూపంలో! (ప్రవక్తలను) పంపేది కూడా మేమే. | అమ్రమ్ మిన్ ఇన్‌దినా. ఇన్నా కున్నా ముర్‌సిలీన్ (5) | اَمْرًا مِّنْ عِنْدِنَا ؕ اِنَّا كُنَّا مُرْسِلِيْنَ ⑤ |
| 6 నీ ప్రభువు దయానుగ్రహం వల్ల. ఆయన సర్వం వినేవాడు, సర్వం తెలిసినవాడు. | రహ్మతమ్ మిర్ రబ్బిక్. ఇన్నహూ హువ స్సమీఉల్ అలీమ్ (6) | رَحْمَةً مِّنْ رَّبِّكَ ؕ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ⑥ |
| 7 మీరు గనక నమ్మగలిగితే ఆయనే భూమ్యాకాశాలకు, వాటి మధ్యనున్న సమస్తానికీ ప్రభువు. | రబ్బి స్సమావాతి వల్ అర్‌ద్వి వమా బైనహుమా ఇన్ కున్‌తుమ్ మూకినీన్ (7) | رَبِّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۘ اِنْ كُنْتُمْ مُّوْقِنِيْنَ ⑦ |
| 8 ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ఆయనే బ్రతికిస్తున్నాడు, ఆయనే చంపుతున్నాడు. ఆయనే మీ ప్రభువు, పూర్వీకులైన మీ తాత ముత్తాతలకు కూడా (ఆయనే) ప్రభువు. | లా ఇలాహ ఇల్లా హువ యుహ్యీ వ యుమీత్. రబ్బుకుమ్ వ రబ్బు ఆబాఇకుముల్ అవ్వలీన్ (8) | لَآ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ وَيُمِيْتُ ؕ رَبُّكُمْ وَرَبُّ اٰبَآىِٕكُمُ الْاَوَّلِيْنَ ⑧ |
| 9 అది కాదు, వారు సంశయానికి లోనై, ఆడుకుంటున్నారు. | బల్ హుమ్ ఫీ షక్కియ్ యల్‌అబూన్ (9) | بَلْ هُمْ فِيْ شَكٍّ يَّلْعَبُوْنَ ⑨ |

1. 'శుభప్రదమైన రాత్రి' అంటే లైలతుల్ ఖద్ర్ (ఘనమైన రాత్రి) అని భావం.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ : పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | خ ఖ : 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క : కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ : ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ : Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **10** కనుక నువ్వు, ఆకాశం స్పష్టమయిన పొగను తీసుకువచ్చే రోజు కోసం ఎదురు చూడు. | ఫర్తకిబ్ యౌమ తఅ్తి స్సమాఉ బి దుఖానిమ్ ముబీన్ (10) | فَارْتَقِبْ يَوْمَ تَأْتِي السَّمَاءُ بِدُخَانٍ مُّبِينٍ (10) |
| **11** అది మనుషుల్ని ముట్టడిస్తుంది. అదొక వ్యధాభరితమైన శిక్ష. | యగ్‌షన్నాస్. హాజా అజాబున్ అలీమ్ (11) | يَّغْشَى النَّاسَ ۖ هَٰذَا عَذَابٌ أَلِيمٌ (11) |
| **12** (అప్పుడు వారు) "మా ప్రభూ! ఈ విపత్తును మా నుండి దూరం చేయి. మేము నిజంగానే విశ్వసిస్తాము" (అని ప్రాధేయపడతారు). | రబ్బనక్షిఫ్ అన్నల్ అజాబ ఇన్నా ముఅ్మినూన్ (12) | رَبَّنَا اكْشِفْ عَنَّا الْعَذَابَ إِنَّا مُؤْمِنُونَ (12) |
| **13** ఉపదేశం ఇప్పుడు వారికి ఎలా లాభదాయకం అవుతుంది? – అన్నీ విడమరచి చెప్పే ప్రవక్త వారి వద్దకు (ఎప్పుడో) వచ్చేశాడు. | అన్నా లహుముజ్జిక్రా వ ఖద్ జాఅహుమ్ రసూలుమ్ ముబీన్ (13) | أَنَّىٰ لَهُمُ الذِّكْرَىٰ وَقَدْ جَاءَهُمْ رَسُولٌ مُّبِينٌ (13) |
| **14** అయినా వాళ్లు అతన్నుండి ముఖం త్రిప్పుకున్నారు. "ఇతను (ఇతరుల చేత మాటలు) నేర్పబడిన పిచ్చివానిలా ఉన్నాడు"అని అన్నారు. | సుమ్మ తవల్లౌ అన్హు వ ఖాలూ ముఅల్లముమ్ మజ్నూన్ (14) | ثُمَّ تَوَلَّوْا عَنْهُ وَقَالُوا مُعَلَّمٌ مَّجْنُونٌ (14) |
| **15** మేము ఈ విపత్తును కొద్దిగా తొలగిస్తాము. (కాని ఏం లాభం?) మీరు మళ్లీ యధాస్థితి (అవిశ్వాస స్థితి)కి వస్తారు. | ఇన్నా కాషిఫుల్ అజాబి ఖలీలన్ ఇన్నకుమ్ ఆఇదూన్ (15) | إِنَّا كَاشِفُو الْعَذَابِ قَلِيلًا ۚ إِنَّكُمْ عَائِدُونَ (15) |
| **16** ఏ రోజున మేము మిమ్మల్ని చాలా గట్టిగా పట్టుకుంటామో (ఆ రోజు) మీపై తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాము. | యౌమ నబ్తిషుల్ బత్షతల్ కుబ్రా. ఇన్నా మున్‌తఖిమూన్ (16) | يَوْمَ نَبْطِشُ الْبَطْشَةَ الْكُبْرَىٰ إِنَّا مُنتَقِمُونَ (16) |
| **17** వీరికి పూర్వం ఫిరౌన్ జాతి వారిని(కూడా)మేము పరీక్షించాము. వాళ్ల దగ్గరకు గౌరవనీయుడైన ప్రవక్త వచ్చాడు. | వ లఖద్ ఫతన్నా ఖబ్లహుమ్ ఖౌమ ఫిర్ఔన వ జాఅహుమ్ రసూలున్ కరీమ్ (17) | وَلَقَدْ فَتَنَّا قَبْلَهُمْ قَوْمَ فِرْعَوْنَ وَجَاءَهُمْ رَسُولٌ كَرِيمٌ (17) |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 18 (అతనిలా అన్నాడు): "దైవదాసులను నాకప్పగించండి.[2] నేను మీ వద్దకు పంపబడిన నమ్మకస్థుణ్ణి అయిన ప్రవక్తను. | అన్ అద్దూ ఇలయ్య ఇబాదల్లాహ్. ఇన్నీ లకుమ్ రసూలున్ అమీన్ (18) | أَنْ أَدُّوٓا إِلَىَّ عِبَادَ ٱللَّهِ ۖ إِنِّى لَكُمْ رَسُولٌ أَمِينٌ ﴿١٨﴾ |
| 19 "మీరు అల్లాహ్ ముందు తలబిరుసుతనం ప్రదర్శించకండి. నేను మీ వద్దకు స్పష్టమైన ప్రమాణం తీసుకువచ్చాను. | వ అల్లా తఅ్‌లూ అలల్లాహ్. ఇన్నీ ఆతీకుమ్ బి సుల్‌త్వానిమ్ ముబీన్ (19) | وَأَن لَّا تَعْلُوا عَلَى ٱللَّهِ ۖ إِنِّىٓ ءَاتِيكُم بِسُلْطَٰنٍ مُّبِينٍ ﴿١٩﴾ |
| 20 "మీరు రాళ్లు రువ్వి నన్ను చంపే ప్రయత్నం నుంచి నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్‌ను నేను శరణు వేడుతున్నాను. | వ ఇన్నీ ఉజ్‌తు బి రబ్బీ వ రబ్బికుమ్ అన్ తర్‌జుమూన్ (20) | وَإِنِّى عُذْتُ بِرَبِّى وَرَبِّكُمْ أَن تَرْجُمُونِ ﴿٢٠﴾ |
| 21 "ఒకవేళ మీకు నాపై నమ్మకం లేకపోతే, నా నుండి వేరైపోండి." | వ ఇల్లమ్ తుఅ్‌మినూ లీ ఫఅ్‌తజిలూన్ (21) | وَإِن لَّمْ تُؤْمِنُوا لِى فَٱعْتَزِلُونِ ﴿٢١﴾ |
| 22 (కాని ఎంత నచ్చజెప్పినా వారు వినకపోవటంతో) అతను, "(ఓ ప్రభూ!) ఈ జనులు పాపాత్ములు" అంటూ తన ప్రభువును ప్రార్థించాడు. | ఫ దఆ రబ్బహూ అన్న హాఉలాఇ ఖౌముమ్ ముజ్‌రిమూన్ (22) | فَدَعَا رَبَّهُۥٓ أَنَّ هَٰٓؤُلَآءِ قَوْمٌ مُّجْرِمُونَ ﴿٢٢﴾ |
| 23 "సరే! రాత్రికి రాత్రే నువ్వు నా దాసులను తీసుకుని వెళ్ళిపో. ఖచ్చితంగా మీరు వెంబడించబడతారు. | ఫ అస్‌రి బి ఇబాదీ లైలన్ ఇన్నకుమ్ ముత్తబఊన్ (23) | فَأَسْرِ بِعِبَادِى لَيْلًا إِنَّكُم مُّتَّبَعُونَ ﴿٢٣﴾ |
| 24 "నువ్వు సముద్రాన్ని నిలిచి (చీలి) ఉన్న స్థితిలోనే వదలి వెళ్ళిపో. అయితే ఈ సైన్యం మాత్రం ముంచి వేయబడుతుంది" (అని మేమతనికి సూచించాము). | వత్‌రుకిల్ బహ్‌ర రహ్వా. ఇన్న హుమ్ జున్‌దుమ్ ముగ్‌రఖూన్ (24) | وَٱتْرُكِ ٱلْبَحْرَ رَهْوًا ۖ إِنَّهُمْ جُندٌ مُّغْرَقُونَ ﴿٢٤﴾ |
| 25 వారు ఎన్నో తోటలను, ఊటలను వదలిపోయారు. | కమ్ తరకూ మిన్ జన్నాతివ్ వ ఉయూన్ (25) | كَمْ تَرَكُوا مِن جَنَّٰتٍ وَعُيُونٍ ﴿٢٥﴾ |

2. అంటే మూసా (అలైహిస్సలాం) జాతికి చెందిన బనీ ఇస్రాయీల్ జనులను విముక్తుల్ని చేయండి అని భావం.

Shanti Margam Publications, Hyd. | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح ఫ : పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | خ ఖ : 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| ق క : కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ : ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూం...అగ్గూం... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ : Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **26** మరెన్నో పచ్చనిపొలాలను, చక్కని నిలయాలను, | వ జురూఇవ్ వ మకామిన్ కరీమ్ (26) | وَّزُرُوْعٍ وَّمَقَامٍ كَرِيْمٍ ۝٢٦ |
| **27** ఇంకా తాము అనుభవిస్తూ ఉండే విలాసవంతమైన వస్తువులను కూడా (వదలి పోయారు). | వ నఅ్మతిన్ కానూ ఫీహా ఫాకిహీన్ (27) | وَّنَعْمَةٍ كَانُوْا فِيْهَا فٰكِهِيْنَ ۝٢٧ |
| **28** అంతా ఇట్టే అయిపోయింది. మేము మరో జాతివారిని వాటన్నింటికీ వారసులుగా చేశాము. | కజాలిక్. వ ఔరత్నాహా కౌమన్ ఆఖరీన్ (28) | كَذٰلِكَ ۣ وَاَوْرَثْنٰهَا قَوْمًا اٰخَرِيْنَ ۝٢٨ |
| **29** వారి స్థితిపై నింగీ, నేలా రోదించలేదు. వారికి (కనీసం) గడువు కూడా లభించలేదు. | ఫమా బకత్ అలైహిము స్సమాఉ వల్ అర్దు వమా కానూ మున్జరీన్ (29) | فَمَا بَكَتْ عَلَيْهِمُ السَّمَآءُ وَالْاَرْضُ وَمَا كَانُوْا مُنْظَرِيْنَ ۝٢٩ |
| **30** నిస్సందేహంగా మేమే ఇస్రాయీలు సంతతిని (అత్యంత) అవమానకరమైన శిక్ష (పీడన) నుంచి విడిపించాము. | వ లకద్ నజ్జైనా బనీ ఇస్రాఈల మినల్ అజాబిల్ ముహీన్ (30) | وَلَقَدْ نَجَّيْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ مِنَ الْعَذَابِ الْمُهِيْنِ ۝٣٠ |
| **31** ఫిరౌన్ తరఫున జరిగే (పీడన నుంచి)! నిశ్చయంగా వాడు మహా తలబిరుసు, బరితెగించిపోయిన వాడు. | మిన్ ఫిర్ఔన్. ఇన్నహూ కాన ఆలియమ్ మినల్ ముస్రిఫీన్ (31) | مِنْ فِرْعَوْنَ ۭ اِنَّهٗ كَانَ عَالِيًا مِّنَ الْمُسْرِفِيْنَ ۝٣١ |
| **32** మేము జ్ఞానంతోనే వారికి (ఇస్రాయిూలీయులకు) లోకవాసులపై ప్రాధాన్యతను వొసగాము. | వ లకది ఖ్తర్నాహుమ్ అలా ఇల్మిన్ అలల్ ఆలమీన్ (32) | وَلَقَدِ اخْتَرْنٰهُمْ عَلٰي عِلْمٍ عَلَي الْعٰلَمِيْنَ ۝٣٢ |
| **33** ఇంకా, మేము వారికి స్పష్టమైన పరీక్ష గల సూచనలను ఇచ్చాము. | వ ఆతైనాహుమ్ మినల్ ఆయాతి మా ఫీహి బలాఉమ్ ముబీన్ (33) | وَاٰتَيْنٰهُمْ مِّنَ الْاٰيٰتِ مَا فِيْهِ بَلٰۗـؤٌا مُّبِيْنٌ ۝٣٣ |
| **34** వాళ్లు (మక్కా తిరస్కారులు) ఇలా అంటున్నారు – | ఇన్న హాఉలాఇ ల యకూలూన్ (34) | اِنَّ هٰٓؤُلَاۗءِ لَيَقُوْلُوْنَ ۝٣٤ |
| **35** "ఇక్కడ (ఈ ప్రపంచంలో) మాకు వచ్చే మొదటి మరణమే | ఇన్ హియ ఇల్లా మౌతతునల్ | اِنْ هِىَ اِلَّا مَوْتَتُنَا الْاُوْلٰى وَمَا |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| తప్ప మరొకటిలేదు. మళ్లీ మేము తిరిగి లేపబడటమనేది ఉండదు. | ఊలా వమా నహ్ను బి మున్‌షరిన్ (35) | نَحْنُ بِمُنْشَرِيْنَ ٣٥ |
| 36 "ఒకవేళ మీరు చెప్పేదే నిజమైతే మా తాతముత్తాతలను (తిరిగి) తీసుకు రండి!" | ఫత్‌తూ బి ఆబాఇనా ఇన్‌కున్‌తుమ్ స్వాదికీన్ (36) | فَاْتُوْا بِاٰبَآئِنَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ٣٦ |
| 37 ఏమిటి, వీళ్లు గొప్పవారా లేక 'తుబ్బా' జాతి వారు, వారికి పూర్వం గతించిన వారు గొప్పవారా? మేము వాళ్ళందరినీ అంతమొందించాము. ఎందుకంటే వాళ్లు పాపాత్ములుగా తయారయ్యారు. | అహుమ్ ఖైరున్ అమ్ ఖౌము తుబ్బఇన్‌వ్ వల్లజీన మిన్‌ఖబ్‌లిహిమ్. అహ్‌లక్‌నాహుమ్ ఇన్నహుమ్ కానూ ముజ్‌రిమీన్ (37) | اَهُمْ خَيْرٌ اَمْ قَوْمُ تُبَّعٍ ۙ وَّالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ اَهْلَكْنٰهُمْ ۫ اِنَّهُمْ كَانُوْا مُجْرِمِيْنَ ٣٧ |
| 38 మేము భూమ్యాకాశాలను, వాటి మధ్యనున్న వస్తువులను ఏదో తమాషాగా (ఆషామాషీగా) సృష్టించ లేదు. | వమా ఖలక్‌న స్సమావాతి వల్ అర్‌ద్వ వమా బైనహుమా లాఇబీన్ (38) | وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ ٣٨ |
| 39 పైగా మేము వాటిని సత్య (ప్రణాళికా) బద్ధంగానే సృజించాము. కాని వారిలో చాలామందికి తెలీదు. | మా ఖలక్‌నాహుమా ఇల్లా బిల్ హక్కి వలాకిన్న అక్‌త్సరహుమ్ లా యత్‌లమూన్(39) | مَا خَلَقْنٰهُمَآ اِلَّا بِالْحَقِّ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ٣٩ |
| 40 నిశ్చయంగా తీర్పు దినం, వారందరి కోసం నిర్ణయించబడిన ఒక (వాగ్దాన) సమయం. | ఇన్న యౌమల్ ఫస్వ్‌లి మీకాతుహుమ్ అజ్‌మఈన్ (40) | اِنَّ يَوْمَ الْفَصْلِ مِيْقَاتُهُمْ اَجْمَعِيْنَ ۙ ٤٠ |
| 41 ఆ రోజు ఏ స్నేహితుడూ మరో స్నేహితునికి ఏ కాస్త కూడా పనికి రాడు. మరి వారికెలాంటి సహాయం కూడా లభించదు. | యౌమ లా యుగ్‌నీ మౌలన్ అమ్ మౌలన్ షైఅవ్‌ వలా హుమ్ యున్‌స్వరూన్ (41) | يَوْمَ لَا يُغْنِيْ مَوْلًى عَنْ مَّوْلًى شَيْـًٔا وَّلَا هُمْ يُنْصَرُوْنَ ۙ ٤١ |
| 42 కాని అల్లాహ్ ఎవరినయినా కనికరిస్తే అది వేరే విషయం. నిశ్చ | ఇల్లా మర్రహిమల్లాహ్. ఇన్నహూ | اِلَّا مَنْ رَّحِمَ اللّٰهُ ؕ اِنَّهٗ هُوَ الْعَزِيْزُ الرَّحِيْمُ ٤٢ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ్హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంగ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘాఁ...అఘాఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| యంగా ఆయన సర్వాధిక్యుడు, దయాశీలి. | హువల్ అజీజు ర్రహీమ్ (42) | |
| 43 నిశ్చయంగా జెముడు వృక్షం (జఖ్ఖూమ్ చెట్టు). | ఇన్న షజరత జ్జక్కూమ్ (43) | إِنَّ شَجَرَتَ الزَّقُّومِ ﴿٤٣﴾ |
| 44 పాపాత్ముల ఆహారంగా ఉంటుంది. | త్వఆముల్ అసీమ్ (44) | طَعَامُ الْأَثِيمِ ﴿٤٤﴾ |
| 45అది నూనె గసిలాగా ఉంటుంది. కడుపులోకి పోయి ఉడుకుతూ ఉంటుంది. | కల్ ముహ్ల్. యగ్లీ ఫిల్ బుత్వూన్ (45) | كَالْمُهْلِ يَغْلِي فِي الْبُطُونِ ﴿٤٥﴾ |
| 46 సల సలా కాగే నీరు మాదిరిగా ఉడుకుతూ ఉంటుంది! | క గల్‌యిల్ హమీమ్ (46) | كَغَلْيِ الْحَمِيمِ ﴿٤٦﴾ |
| 47 "వాడ్ని పట్టుకోండి. ఈడ్చు కుంటూ పోయిన రకాగ్ని నడిబొడ్డున పడవెయ్యండి." | ఖుజూహు ఫఅ్తిలూహు ఇలా సవాఇల్ జహీమ్ (47) | خُذُوهُ فَاعْتِلُوهُ إِلَىٰ سَوَاءِ الْجَحِيمِ ﴿٤٧﴾ |
| 48 "పిదప అతని నెత్తిమీద సలసలా కాగే నీరును - శిక్షగా- కుమ్మరిం చండి" (అని కేక వేయబడుతుంది). | సుమ్మ స్వుబ్బూ ఫౌక రఅ్సిహీ మిన్ అజాబిల్ హమీమ్ (48) | ثُمَّ صُبُّوا فَوْقَ رَأْسِهِ مِنْ عَذَابِ الْحَمِيمِ ﴿٤٨﴾ |
| 49 రుచిచూడు! నువ్వు గొప్ప శక్తి మంతునిలా, మర్యాదస్తునిలా వుండే వాడివిగా! | జుక్ ఇన్నక అన్‌తల్ అజీజుల్ కరీమ్ (49) | ذُقْ إِنَّكَ أَنْتَ الْعَزِيزُ الْكَرِيمُ ﴿٤٩﴾ |
| 50 దేనిపట్ల మీరు సందిగ్ధంలో పడ్డారో అది ఇదే (అని వారితో అనబడుతుంది). | ఇన్న హాజా మా కున్‌తుమ్ బిహీ తమ్‌తరూన్ (50) | إِنَّ هَٰذَا مَا كُنْتُمْ بِهِ تَمْتَرُونَ ﴿٥٠﴾ |
| 51 నిశ్చయంగా దైవభీతిపరాయ ణులు సురక్షిత (ప్రశాంత) స్థలంలో ఉంటారు. | ఇన్నల్ ముత్తకీన ఫీ మకామిన్ అమీన్ (51) | إِنَّ الْمُتَّقِينَ فِي مَقَامٍ أَمِينٍ ﴿٥١﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 52 ఉద్యాన వనాల, చెలమల మధ్యన... | ఫీ జన్నాతివ్‌ వ ఉయూన్ (52) | فِي جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿٥٢﴾ |
| 53 పల్చటి సిల్కు వస్త్రాలను, దళసరి పట్టు వస్త్రాలను ధరించి ఎదురెదురుగా ఆసీనులై ఉంటారు. | యల్‌బసూన మిన్‌ సున్‌దుసివ్‌ వ ఇస్‌తబ్‌రకిమ్ ముతకాబిలీన్ (53) | يَّلْبَسُوْنَ مِنْ سُنْدُسٍ وَّاِسْتَبْرَقٍ مُّتَقٰبِلِيْنَ ﴿٥٣﴾ |
| 54 (భక్తిపరాయణుల పట్ల) ఇలాగే వ్యవహరించబడుతుంది. (అంతే కాదు) పెద్దపెద్ద కన్నులు గల (హూరు) అందగత్తెలతో మేము వారి వివాహం జరిపిస్తాము. | కజాలిక్. వ జవ్వజ్‌నాహుమ్ బి హూరిన్ ఈన్ (54) | كَذٰلِكَ وَزَوَّجْنٰهُمْ بِحُوْرٍ عِيْنٍ ﴿٥٤﴾ |
| 55 వారక్కడ నిక్షేపంగా (కూర్చొని) అన్ని రకాల పండ్లు ఫలాదులను తెప్పించుకుంటూ ఉంటారు. | యద్ఊన ఫీహా బి కుల్లి ఫాకిహతిన్ ఆమినీన్ (55) | يَدْعُوْنَ فِيْهَا بِكُلِّ فَاكِهَةٍ اٰمِنِيْنَ ﴿٥٥﴾ |
| 56 మొదటిసారి వచ్చిన మరణం తప్ప, మరింకా వారు అక్కడ మరణం రుచి చూడటమనేదే ఉండదు. నరకాగ్ని శిక్ష నుండి అల్లాహ్ వారిని రక్షించాడు. | లా యుజూకూన ఫీహల్ మౌత ఇల్లల్ మౌతతల్ ఊలా. వ వకాహుమ్ అజాబల్ జహీమ్ (56) | لَا يَذُوْقُوْنَ فِيْهَا الْمَوْتَ اِلَّا الْمَوْتَةَ الْاُوْلٰى ۚ وَوَقٰىهُمْ عَذَابَ الْجَحِيْمِ ﴿٥٦﴾ |
| 57 ఇది కేవలం నీ ప్రభువు కృప మాత్రమే. చాలా గొప్ప విజయమంటే ఇదే. | ఫద్‌లమ్ మిర్రబ్బిక్. జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్ (57) | فَضْلًا مِّنْ رَّبِّكَ ۗ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٥٧﴾ |
| 58 (ఓ ప్రవక్తా!) వారు ఉపదేశాన్ని గ్రహించేటందుకుగాను మేము దీనిని (ఈ ఖురానును) నీ భాషలో సులభతరం చేశాము. | ఫ ఇన్నమా యస్సర్‌నాహు బి లిసానిక లఅల్లహుమ్ యతజక్కరూన్ (58) | فَاِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿٥٨﴾ |
| 59 కనుక నువ్వు కూడా నిరీక్షించు, వారు కూడా నిరీక్షిస్తున్నారు. | ఫర్‌తకిబ్ ఇన్నహుమ్ ముర్‌తకిబూన్ (59) | فَارْتَقِبْ اِنَّهُمْ مُّرْتَقِبُوْنَ ﴿٥٩﴾ |